# MADANAPALLE INSTITUTE OF TECHNOLOGY & SCIENCE

(UGC - AUTONOMOUS)

Report on

## Central Vigilance Awareness week, Integrity Pledge

**Organized by NSS Cell - MITS**

**04-November-2016**




**Submitted by: Dr K V V Raaju – NSS Program Officer, MITS**

Central Vigilance Commission (CVC), the apex integrity institution of the country which endeavors to promote integrity, transparency & accountability in public life decided that this year **Vigilance Awareness Week** would be observed from 31st October, 2016 to 5th November, 2016 with the theme "Public participation in promoting Integrity and eradicating Corruption". NSS cell organized a Pledge at MRO office Kurabalakota.

On 4th Friday All the NSS volunteers, along with program officer and Assistant program officer, reached MRO office kurabalakota by Bus. Mandal Thasildhar M. S. Muni Pratap received us with warm welcome. All the employees of MPDO, MRO, INDIAN BANK, MPP School, aunganwadi employees and volunteers of NSS CELL MITS assembled at MDO office hall.

Dr K V V Raaju program officer addressed the gathering and invited Thasil Dhar M. S. Munipratap, Superintendent Gouse Bhasha, MPDO, Reddappa Reddy Manager Indian Bank to the stage. Thasil dhar Muni Pratap in his speech told that all the youngsters of India should concentrate on getting private and software jobs so that their salaries would be high and they can't get tempted for taking bribe. He also expressed that it was very good that all the people assembled here for taking an Integrity pledge against corruption.

Gouse Bhasha superintendent of MPDO office addressed the gathering. He, in his speech, expressed that for all the employees APJ ABDUL KALAM is the role model and every employee should inspire with the great life of KALAM. He also said that Swami Vivekananda is also role model for all our student community.

Reddappa Reddy Manager Indian Bank also expressed his happiness with the program and he and his staff inspired with the Pledge against Corruption. Finally Dr. Raaju Program Officer organized the Integrity Pledge against Corruption. The program became a grand success with the participation of all the people.

**Paper Clips:**

## పటేల్ సేవలు చిరస్మరణీయం

**కురబలకోట, న్యూస్‌టుడే:** జాతీయ సమైక్యతకు సర్దార్ వల్లభాయ్ పటేల్ చేసిన కృషి చిరస్మరణీయమని తహసీల్దారు ఎం.ఎస్.మునిప్రతాప్ పేర్కొన్నారు. 'జాతీయ సమైక్యత- అవినీతి రహిత సమాజం' అనే అంశంపై శుక్రవారం మిట్స్ ఇంజినీరింగ్ కళాశాల ఎన్ఎస్ఎస్ విభాగం ఆధ్వర్యంలో అవగాహన సదస్సు జరిగింది. తహసీల్దారు మాట్లాడుతూ.. స్వాతంత్ర్యం వచ్చిన తర్వాత కూడా మనదేశంలో అనేక స్వతంత్ర సంస్థానాలుండగా.. ఇవి అభివృద్ధికి ఆటంకమని తలచిన పటేల్ అందరి సంస్థానాధీశులతో చాకచక్యంగా వ్యవహరించి విలీనం చేయించారని గుర్తుచేశారు. దేశ సమైక్యతకు ప్రతి పౌరుడు కృషి చేయాల్సిన అవసరం ఉందన్నారు. అవినీతిని సమూలంగా నిర్మూలించాలంటే కేవలం యువతకే సాధ్యమన్నారు. సాంకేతిక పరిజ్ఞానం అందుబాటులో ఉన్నా. . అవినీతి మాత్రం పెచ్చుమీరి పోతోందన్నారు. సదస్సుల ద్వారా ప్రజలు, విద్యార్థులు, యువతలో చైతన్యం తీసుకురావడం శుభ పరిణామమన్నారు. కార్యక్రమంలో ఈవోపీఆర్డీ దిలీప్‌కుమార్, గౌస్‌బాషా, ఇండియన్ బ్యాంకు మేనేజర్ రెడ్డెప్పరెడ్డి, ఎన్ఎస్ఎస్ పీవో డాక్టర్ రాజు, శ్రీనివాసులు తదితరులు పాల్గొన్నారు.



కార్యక్రమంలో మాట్లాడుతున్న తహసీల్దారు మునిప్రతాప్

## ప్రభుత్వ ఉద్యోగుల దగ్గర ప్రతిజ్ఞ చేయించిన మిట్స్ యాజమాణ్యం



**కురబలకోట న్యూస్:** మిట్స్ ఇంజనీరింగ్ కళాశాల వారు కురబలకోటలోని స్థానిక మండల రెవెన్యూ కార్యాలయం నందు మండల ప్రజాపరిషథ్, యు.పి.పి స్కూల్, అంగన్‌వాడి, ఇండియన్‌బ్యాంకు, ఉద్యోగులతో మరియు స్థానిక ప్రజలు కలసి జాతీయ సమైఖ్యత మరియు అవినీతిరహిత సమాజం కోసం ప్రమాణంను చేయించారు. కేంద్ర ప్రభుత్వం అక్టోబర్‌నెల 31 నుండి ఈ నెల 5వ తేదీ వరకు అవినీతి నిర్మూలన వారోత్సవాలు సందర్భంగా ఈ కార్యక్రమాన్ని నిర్వహించినారు. ఈ కార్యక్రమంలో కురబలకోట తహశిల్దార్ మునిప్రతాప్ మాట్లాడుతూ ప్రజలు,యువకులు ప్రైవేటు ఉద్యోగులు సాదించి అవినీతిరహిత సమాజాన్ని స్థాపించాలని భారతదేశాన్ని అవినీతి రహిత దేశంగా మార్చాలని తెలియజేశారు. ఇండియన్ బ్యాంకు మేనేజర్ రెడ్డెప్పరెడ్డి మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం చేపట్టిన ఈ వారోత్సవాలు గురించి ఎంతో ఆనందంగా వుందని, ఈ ప్రతిజ్ఞ చేయడం సంతోషంగా వుందని తెలిపారు. ఎం.డి.ఒ సూపర్‌డెంట్ గౌస్‌బాషా మాట్లాడుతూ కంప్యూటర్ జోషన్ వచ్చి పారదర్శకత వచ్చిందన్నారు. ప్రతి ఒక్కరూ ఎ.పి.జె అబ్దుల్ కలాంను ఆదర్శంగా తీసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఎస్.ఎస్.ఎస్ పి.ఓ డాక్టర్ రాజు, అందరితో ప్రతిజ్ఞ చేయించారు.

## అవినీతి పోవాలి

**కురబలకోట:** అవినీతిని నియంత్రించాల్సిన అవసరం ఉందని కురబలకోట తహశీల్దారు మునిప్రతాప్ అన్నారు. అవినీతి నిర్మూలన వారోత్సవాలను పురస్కరించుకుని శుక్రవారం మండల పరిషత్ కార్యాలయంలో జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ విలువలు కలిగిన వ్యక్తిగా గుర్తింపు తెచ్చుకునేందుకు పాటుపడాలన్నారు. ముందు గా విద్యా వ్యవస్థలో మార్పు తీసుకు రావాల్సి ఉందన్నారు. ఇండియన్ బ్యాంకు మేనేజర్ రెడ్డెప్ప రెడ్డి, ఇఓఆర్‌డి నాయక్, సూపరింటెండెంట్ గౌస్‌బాషా, డాక్టర్ రాజు తదితరులు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న తహశీల్దారు మునిప్రతాప్


సాక్షి Sat, 05 November 2016
epaper.sakshi.com//c/14408807

# MADANAPALLE INSTITUTE OF TECHNOLOGY & SCIENCE
## (UGC - AUTONOMOUS)

## ఆంగ్లబాషపై పట్టుతో ప్రపంచ పరిజ్ఞానం

**– మిట్స్‌లో ఫ్యాకల్టీ డెవలప్‌మెంట్ ప్రోగ్రామ్‌లో నరసింహారావు**




విశాలాంధ్ర– కురబలకోట : ఆంగ్లభాషపై పట్టుతోనే ప్రపంచ పరిజ్ఞానం సాధించవచ్చని సింహపురి విశ్వ విద్యాలయ సీనియర్ అసిస్టెంట్ ప్రొ॥ కె.నరసింహారావు పేర్కొన్నారు. కురబలకోటలోని మిట్స్ కళాశాలలో ఇంగ్లీష్, ఫారెన్ ల్యాంగేజ్ విభాగం ఆధ్వర్యంలో మూడు రోజుల పాటు ఫ్యాకల్టీ డెవలప్‌మెంట్ ప్రోగ్రామ్‌ను బుధవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా టీచింగ్ టు ఓర్డ్స్ ఎక్సలెన్సీ అనే అంశంపై సెమినార్ నిర్వ హించారు. ఈ కార్యక్రమంలో సింహపురి విశ్వవిద్యాలయ సీనియర్ అసిస్టెంట్ ప్రొ॥ కె.నరసింహారావు ముఖ్య అతిధిగా మాట్లాడుతూ బాహ్య ప్రపంచ పరిజ్ఞానాన్ని పెంచుకోవాలన్న, ప్రపంచ దేశాలతో సంబం ధాలు, ఉద్యోగాలు పొందాలనుకున్నా ఉన్నత శిఖరాలకు చేరుకోవాలన్నా ఆంగ్ల భాషపై పట్టు ముఖ్యం అన్నారు. దేశంలో ప్రస్తుతం ఉపయోగిస్తున్న ఉత్తరం మొదలు ప్రశ్నాపత్రాలు, ఉన్నత న్యాయస్థానాల పత్రాలు, వివిధ విభాగాలలోని పత్రాలన్నీ ఆంగ్ల భాషలోనే ఉండటం మూలంగా టెక్నాలజీ మొత్తం ఆంగ్లభాషపైనే ఆధారపడి ఉందని కావున విద్యార్థులు ఆంగ్లభాష నందు పట్టు సాధించినట్లైతేనే భవిష్యత్‌కు ఆటంకాలు ఉండవన్నారు. ప్రతి విద్యార్థి ఆంగ్ల భాషలో పట్టు సాధించాలంటే ఆంగ్ల పేపర్లు, కళాశాలలో చదివించాలని, ఆర్టికల్స్ చదివించాలని, ఆంగ్లంలోనే సంభాషణలు కొనసాగించాలని సూచించారు. కళాశాల నందు ఇంగ్లీష్ విభాగం అనేది అన్ని చోట్ల చూశామని మిట్స్ కళాశాల నందు డిపార్ట్‌మెంట్ ఆఫ్ ఇంగ్లీష్ అండ్ ఫారెన్ ల్యాంగ్వేజెస్ ఏర్పాటు చేసి ఉండటం కళాశాల బాధ్యతను గుర్తు చేస్తోందన్నారు. ఈ కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపాల్ డా॥ హంపమ్మ, విభాగాధిపతి రషీదాభేగం, టెక్యో కోఆర్డినేటర్ రామచంద్రప్రసాద్‌లు, రాష్ట్ర నలుమూలల నుంచి వివిధ ఇంజనీరింగ్ కళాశాలలకు చెందిన అధ్యాపకులు పాల్గొన్నారు.

## ఆంగ్ల భాషపై పట్టు ఎంతో అవసరం

**★ విక్రమసింహపురి విశ్వవిద్యాలయం ప్రొఫెసర్ నరసింహరావు**




మిట్స్‌లో టీచింగ్ టువోర్డ్స్ ఎక్సెలెన్సీ అంశంపై జరిగిన సదస్సులో మాట్లాడుతున్న ప్రొఫెసర్ నరసింహారావు

మదనపల్లె, అక్టోబర్ 26: బాహ్య ప్రపంచ పరిజ్ఞానం పెంచుకోవాలన్నా, ప్రపంచ దేశాలతో సత్సంబంధాలు పెంచుకోవాలన్నా, ప్రపంచంలో ఎక్కడైనా ఉద్యోగం సాధించాలన్నా, సాధారణ వ్యక్తిగా ఉన్నత శిఖరాలు చేరుకోవాలన్నా అంగ్ల భాషపై పట్టు ఎంతో ముఖ్యమని నెల్లూరు విక్రమ సింహపురి విశ్వవిద్యాలయం సీనియర్ ప్రొఫెసర్ డాక్టర్ నరసింహరావు అన్నారు. బుధవారం అంగళ్లు సమీపంలోని మిట్స్ ఇంజనీరింగ్ కళాశాలలో ఇంగ్లీష్ అండ్ ఫారిన్ లాంగ్వేజ్ విభాగం ఆధ్వర్యంలో మూడురోజుల పాటు ఫ్యాకల్టీ డెవలెప్‌మెంట్ ప్రోగ్రాం నిర్వహించారు. టీచింగ్ టువోర్డ్స్ ఎక్సెలెన్సీ అనే అంశంపై నిర్వహించిన ఈ కార్యక్రమానికి రాష్ట్ర నలుమూలల నుంచి వివిధ ఇంజనీరింగ్ కళాశాలలకు చెందిన అధ్యాపకులు, విద్యార్థులు హాజరయ్యారు. మూడురోజుల పాటు జరిగే సదస్సుకు హాజరైన నరసింహారావు మాట్లాడుతూ ప్రస్తుతం దేశంలో ఉపయోగిస్తున్న చిన్న ఉత్తరం నుంచి ప్రశ్నాపత్రాలు, ఉన్నత న్యాయస్థాన పత్రాలు, దేశంలో వివిధ విభాగాలలో పత్రాలు అన్నీ అంగ్లభాషలోనే ఉండటం, టెక్నాలజీ మొత్తం ఇంగ్లీష్ భాషపైనే ఆధారపడి ఉండటం వల్ల విద్యార్థులు ఇంగ్లీష్‌భాషలో పట్టు సాధిస్తే వారి భవిష్యత్తుకు ఎలాంటి అటంకాలు లేక సాఫీగా సాగిపోయేలా ఉంటుందన్నారు. ప్రతి విద్యార్థి అంగ్ల భాషపై పట్టు సాధించాలంటే ప్రతి రోజు అంగ్ల దినపత్రికలు, మ్యాగ్‌జైన్స్, ఆర్టికల్స్ చదవాలని, వీలైనంత ఎక్కువగా అంగ్లంలోనే మాట్లాడుకోవాలని, వీటిపైన ఉపాధ్యాయులు బాధ్యత తీసుకోవాలన్నారు. కళాశాలల నుంచి ఆంగ్లం విభాగం అని అనేకచోట్ల చూశానని, అయితే మిట్స్ కళాశాలలో డిపార్ట్‌మెంట్ అఫ్ ఇంగ్లీష్ అండ్ ఫారిన్ లాంగ్వేజస్ ఏర్పాటు చేయడం కళాశాల యాజమాన్యానికి విద్యార్థులపై ఉన్న బాధ్యతను గుర్తుచేశారు. ఈ కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపాల్ డాక్టర్ హంపమ్మ, విభాగాధిపతి డాక్టర్ రషీదాబేగం, టెక్యూప్ కో-ఆర్డినేటర్ డాక్టర్ రామచంద్రప్రసాద్, తదితరులు ఉన్నారు.

## విదేశీ భాషలపై పరిజ్ఞానాన్ని పెంపొందించుకోవాలి

**కురబలకోట:** విదేశీ భాషలపై పరిజ్ఞానాన్ని పెంపొందించుకోవాలని సీనియర్ అసిస్టెంట్ ప్రొఫెసర్ నరసింహరావు పేర్కొన్నారు. అంగళ్లు సమీపంలోని మిట్స్ ఇంజనీ రింగ్ కళాశాలలో ఫారిన్‌లాంగ్వేజ్ విభాగం ఆధ్వర్యంలో ఎస్‌డీపీ ఆధ్వర్యంలో వర్క్‌షాపును నిర్వహించారు. ఈసందర్భంగా టీచింగ్ టువర్క్ ఎక్సలర్టీ అనే అంశంపై వర్క్‌షాపును నిర్వహించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ విదేశీ పరిజ్ఞానం అవగాహన పెంపొందించుకోవాలన్నారు. ప్రపంచ వ్యాప్తంగా విదేశీ భాషలకు తీవ్ర పోటీతత్వం నెలకొందని దీనిని దృష్టిలో ఉంచుకుని ప్రతిఒక్కరూ మందుకుసాగాలన్నారు. విదేశీ భాషలైన ఫ్రెంచ్, జర్మన్, తైవాన్ తదితర భాషలకు డిమాండ్ నెలకొందని దీనిపై పట్టు సాధించాలన్నారు. అంతేకాకుండా ఆంగ్లం భాషపై అన్ని విధాలుగా పట్టు సాధించి కృషిచేయాలన్నారు. ఈకార్యక్రమంలో ప్రిన్సిపాల్ డాక్టర్ సి.యువరాజ్, తదితరులు పాల్గొన్నారు.




మాట్లాడుతున్న అసిస్టెంట్ ప్రొఫెసర్ నరసింహారావు